# Awareness Program in Andra Pradesh on Utilization and Conservation agents in Rugose Spiraling Whitefly Management.

## Rugose Spiraling Whitefly Management through Biological Control agents




## Biological Control is the Viable option for Rugose Spiraling Whitefly Management



## Three AICRP Centres on Biological Control of Crop Pests in Andhra Pradesh State


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





తూర్పుగోదావరి
16
శుక్రవారం 6 జూలై 2018


### 'రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో జీవనియంత్రణ కేంద్రాలు'




అంబాజీపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చాందీష్ ఆర్ బల్లాల్

అంబాజీపేట, జూలై 5: కొబ్బరితోపాటు ఇతర పంటల్లో ఆశించే రూగోస్ (తెల్లదోమ), నల్లముట్టి పురుగు, వంటి వాటిని నియంత్రించేందుకు రాష్ట్రం లోని మూడు ప్రాంతాల్లో జీవ నియంత్రణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండ లి(ఐసీఏఆర్), జీవనియంత్రణ సమన్వయ పథకం డైరక్టర్ డాక్టర్ చాందీష్ ఆర్ బ ల్లాల్ పేర్కొన్నారు. అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో కొబ్బరిపై ఆశించిన రూగోస్ తెల్లదోమ నివారణపై రైతు సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవి ద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్ఛ్ డాక్టర్ జె.దీలిప్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చాందీష్ బల్లాల్ మాట్లాడుతూ కొబ్బరితోపాటు ఇతర పంటలను ఆశిస్తున్న పురుగుల నివారణకు జీవని యంత్రణ పద్ధతులు అవలంభించాలన్నారు. దేశవ్యా ప్తంగా 29కేంద్రాల్లో జీవనియంత్రణ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఈ ఏడాది కొత్తగా అంబాజీ పేట, అనకాపల్లి, రాజమహేంద్రవరంలోని సీటీఆర్ఐ లలో జీవనియంత్రణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జీవనియంత్రణ కేంద్రానికి రూ.5లక్షలు వంతున కేటాయించామన్నారు. వీటిని రూగోస్, నల్లముట్టి పురుగు నియంత్రణకు ఉపయో గించనున్నామన్నారు. ఇటీవల కాలంలో కొబ్బ రితోపాటు పూలతోటలు, ఉద్యాన పంటలను ఆశించిన నష్టాలను కలుగ చేస్తున్న రూగోస్(తెల్లదోమ) నివార ణకు రైతులు జీవనియంత్రణ పద్ధతులు పాటించాల న్నారు. సమవేశంలో ఉద్యానశాఖ డైరక్టర్ బోణం నాగేశ్వరరావు, ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ రామానందం, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.బి.వి.చ లపతిరావు, ఈ.పద్మ, ఏడీహెచ్ సీహెచ్ శ్రీనివాసులు, రైతులు దొంగ నాగేశ్వరరావు, వీరా రామం తదిత రులు పాల్గొన్నారు.

## Rugose Spiraling Whitefly cannot be controlled 100 percent.


ఆంధ్రభూమి
శుక్రవారం, 6 జూలై 2018 రాజమహేంద్రవరం


### తెల్లదోమను నూరుశాతం అరికట్టలేం

అంబాజీపేట, జూలై 5: తూర్పుగోదా వరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల పంటలను ఆశించిన రూగోస్ సర్పిలాకార తెల్లదోమను నూరు శాతం నిర్మూలించలేమని ఐసిఎఆర్ డైరెక్టర్ డాక్టర్ ఛాందీస్ ఆర్ బల్లాల్ స్పష్టం చేశారు. దీనిని అదుపు చేసేందుకు జీవ నియంత్రణ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. గురువారం స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానంలో జరిగిన సదస్సుకు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జె.దిలీప్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ ఛాందీస్, విశ్వవిద్యాయం పాలకవర్గ సభ్యులు బోనం నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ ఛాందీస్ మాట్లాడుతూ తెల్లదో మను ఎన్‌కార్సియా గ్వడులోపే అను బదనిక ద్వారా సమర్ధవంతంగా అదుపు చేయువచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జి.రామా నందం, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్‌కె జలాలి, డాక్టర్ లలిత, డాక్టర్ కె.సెల్వ రాజ్, డాక్టర్ కె.శ్రీదేవి, ఆర్ఈసి మెంబర్ బి.లక్ష్మి, డాక్టర్ ఇ.పద్మ పాల్గొన్నారు.